# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికి చర్య

- జిల్లావ్యాప్తంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మల దహనం
- కొవ్వొత్తుల ర్యాలీలు



జిల్లాకేంద్రంలోని కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



బోధన్ పట్టణంలో నిరసన ర్యాలీ చేపడుతున్న హిందూ ఐక్యవేదిక నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 23 : జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై మంగళవారం ఉగ్రవాదుల కాల్పులను జిల్లావ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, యువకులు, హిందూ సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. పర్యాటకులపై కాల్పులు పిరికిపంద చర్య అని, ఈ ఘటనను నిరసిస్తూ బుధవారం కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేయడంతోపాటు వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాల్పుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

జిల్లాకేంద్రంలోని కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సాయారెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మూర్ కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. జిల్లాకేంద్రంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యాలయం నుంచి ధర్నాచౌక్ వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బోధన్ పట్టణంలో, రుద్రూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో యువకులు, నగరంలో, ధర్పల్లి, ఇందల్వాయిలో బీజేపీ ఆధ్వర్యంలో, టీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేశారు.



రుద్రూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న యువకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



ధాన్యాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయీస్ డైరెక్టర్ ప్రసాద్

ఇందల్వాయి, ఏప్రిల్ 23 :చంద్రాయన్‌పల్లి, గన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర సివిల్ సప్లయీస్ డైరెక్టర్ ప్రసాద్.. డీసీవో శ్రీనివాస్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం ఎందుకైందని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. త్వరగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంట కస్టమ్ ఆఫీసర్ సత్యనారాయణ, మ్యానువల్ ఆఫీసర్ మయూరి, సీఈవో రతన్ ఉన్నారు.

## హెల్మెట్‌పై పోలీసుల స్పెషల్ డ్రైవ్

వినాయక్‌నగర్, ఏప్రిల్ 23 : ద్విచక్రవాహదారులు హెల్మెట్ ధరించకపోవడంతోనే ఎక్కువ మంది మృతిచెందుతున్నారని గుర్తించిన పోలీసు శాఖ.. హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలని సీపీ సాయిచైతన్య ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా బుధవారం ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సివిల్, ట్రాఫిక్, స్పెషల్ పార్టీ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించని వారికి ఫైన్ వేయకుండా, తక్షణమే హెల్మెట్ కొనుగోలు చేయిచి, హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## షాపు యజమానికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఏప్రిల్ 23 : సిటీ పోలీస్ యాక్ట్, పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు రాత్రి 10.30 గంటల వరకు వ్యాపారులు షాపులను మూసివేయాలని సూచనలు చేశారు. రెండో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అహ్మద్‌పుర కాలనీలో హాజీ కిరాణా షాపు రాత్రి 10. 30 గంటలు దాటినా తెరిచి ఉంచడంతో షాపు యజమాని షేక్ జుబేర్‌పై కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరుపర్చారు. అతడికి నాలుగు రోజుల జైలుశిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై యాసిర్ అరాఫత్ తెలిపారు.

## దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వాయిదా

కంఠేశ్వర్, ఏప్రిల్ 23 : నగరపాలక సంస్థ పరిధిలో 24, 25, 26 తేదీల్లో చేపట్టాల్సిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలు

ఇందల్వాయి, ఏప్రిల్ 23 : మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ బుధవారం అభినందించారు. అక్షయ 950 (బైపీసీ), అఖిల (948), శ్రీరాణి 912 (ఎంపీసీ), సింధూ (776), జి.సునీత 849 (సీఈసీ), ఎస్. రోజా 776 మార్కులు సాధించినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, పీజీటీ టీచర్స్ డాక్టర్ మహ్మద్ అజ్మత్‌అలీ, సునీత, డేవిడ్, రేఖ, చరణ్‌ప్రసాద్, రాజేశ్, కళావతి, ప్రసాద్, నారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

### పాఠశాలకు 15 ఫ్యాన్ల వితరణ

ధర్పల్లి, ఏప్రిల్ 23 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు 15 ఫ్యాన్లు బుధవారం వితరణ చేశారు. 1983–84 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు శ్రీనివాస్, నారాయణ, నర్సయ్య, శ్రీధర్‌గౌడ్, గంగారాం, సాయన్న, యూసుఫ్ ఫ్యాన్లను అందజేశారు.



ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను జిల్లా యువజన విభాగం నాయకుడు అభిలాష్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. – ఖలీల్‌వాడి, ఏప్రిల్ 23

## టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో రావుల మధుకు డాక్టరేట్



ప్రొఫెసర్లతో రావుల మధు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 23 : టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి రావుల మధు డాక్టరేట్ పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ పర్యవేక్షణలో ప్రిపరేషన్ డెవలప్‌మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నావెల్ నానో క్రిస్టలైన్ సిరియా బేస్ట్ ఎట్రోజీనియస్ క్యాటలిస్ట్ ఫర్ ది కటలిక్ ఇవాల్యూషన్ ఆఫ్ సెలెక్టివ్ ఆక్సిడేషన్ ఆఫ్ ఆరోమాటిక్ అమైన్స్ అంశంపై పరిశోధన చేశారు. బుధవారం నిర్వహించిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో పీహెచ్‌డీ ప్రదానం చేస్తూ ప్రకటించారు. రావుల మధు ప్రస్తుతం శాతవాహన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## లింగనిర్ధారణ చేస్తే చర్యలు తప్పవు

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 23 : పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని అతిక్రమించి, లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ హెచ్చరించారు. గర్భిణులకు స్కానింగ్ చేసి, పుట్టబోయే బిడ్డ వివరాలు తెలిపితే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో బుధవారం జిల్లాస్థాయి సలహా సంఘ సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రాష్ట్ర అధికారుల సూచనల మేరకు ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేడ్ లేకుండా స్కానింగ్ పరీక్షలు నిర్వహించినా, అర్హత లేని వ్యక్తులు రిఫర్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఐదోటౌన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్

వినాయక్‌నగర్, ఏప్రిల్ 23 : జిల్లాకేంద్రంలోని ఐదో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు విజిబల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నార్త్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై గంగాధర్, సివిల్, స్పెషల్ పార్టీ, ఏఆర్ ఫోర్స్ సిబ్బంది.. శాంతినగర్, ఖిల్లా చౌరస్తా, వర్నిరోడ్డు చౌరస్తా తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్‌ప్లేట్ లేని, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన 17 వాహనాలను సీజ్ చేశారు. డాగ్‌స్క్వాడ్ బృందంతో తనిఖీలు చేపట్టి, నేరాల నియంత్రణపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు.

## ఆత్మీయ భరోసా డబ్బులు అందజేయాలి

ధర్పల్లి, ఏప్రిల్ 23 : ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న ఆత్మీయ భరోసా డబ్బులను కాలయాపన చేయకుండా వెంటనే అందజేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏకేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు జి.కిషన్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని గ్రామసభలు పెట్టి అర్హుల జాబితాను ప్రకటించినా ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 23 : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు బాలరాజు, వెంకటేశ్, వనమాల కృష్ణ, శ్రీనివాస్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమ్మె సన్నాహక సదస్సుకు వారు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాలు వెంకన్న, దాసు, రమేశ్‌బాబు, రాజేశ్వర్, మల్లేశ్, శివకుమార్, రవి, శ్రీనివాస్, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్సెసార్ విద్యార్థుల ప్రతిభ

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 23 : ఇంటర్ ఫలితాల్లో జిల్లాకేంద్రంలోని ఎస్సెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నాగిశెట్టి విష్ణు 959/1000, శ్రీరామ్ వెంకటేశ్ 949 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, డైరెక్టర్ హర్షిత్‌గౌడ్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంఎల్‌టీ (ఒకేషనల్)లో ఆర్బియా నాజ్ 483/500, అబ్దుల్ నబీర్ 469/500, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్)లో సంగెం సుమ 450/500 రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ మారయ్యగౌడ్ విద్యార్థులను అభినందించారు.




ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఏఎస్సెసార్ విద్యాసంస్థల చైర్మన్ మారయ్యగౌడ్, అధ్యాపకులు

## రైతుకు భూమిపై పూర్తి హక్కు కల్పించేందుకే 'భూభారతి'



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

చందూర్, ఏప్రిల్ 23 : రైతులకు భూమిపై పూర్తి హక్కు కల్పించేందుకే భూ భారతి పథకాన్ని ప్రభుత్వం అమలుచేసిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. చందూర్, మోస్రా మండలాల్లో బుధవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమంపై అవగాహన పాల్గొన్నారు. భూ సమస్యలు తొలగించేందుకు గ్రామాల వారీగా రెవెన్యూ అధికారులతో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### సంక్షిప్తంగా..

- **ఖిల్లా రామాలయ కమిటీ ప్రమాణ స్వీకారం** - డిచ్‌పల్లి, ఏప్రిల్ 23 : ఖిల్లా డిచ్‌పల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గంతో ఎండోమెంట్ అధికారిణి కమల, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా శాంతయ్య, డైరెక్టర్లుగా గడ్డం నర్సారెడ్డి, సున్నం పోశెట్టి, సూర మాధురి, ఆసది జితేందర్ ప్రమాణస్వీకారం చేశారు.
- **పలు అభివృద్ధి పనులకు శంస్థాపన** - డిచ్‌పల్లి, ఏప్రిల్ 23 : మిట్టాపల్లి, మిట్టాపల్లి తండా, రాంపూర్ (డీ), నర్సింగ్‌పూర్, కమలాపూర్, ఖిల్లా డిచ్‌పల్లి, ఘన్‌పూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. రూ. 11 కోట్ల 69 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు.
- **కోటగిరి ఇన్‌చార్జి ఎంపీడీవోగా చందర్** - కోటగిరి, ఏప్రిల్ 23 : కోటగిరి మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా చందర్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగావిధులు నిర్వర్తించిన శ్రీనివాస్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ప్రస్తుతం పోతంగల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఉన్న చందర్‌కు బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.
- **ఘనంగా ఉపనయన మహోత్సవం** - సుభాష్‌నగర్, ఏప్రిల్ 23 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ రామాలయంలో ఇందూరు బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఉచిత సామూహిక ఉపనయనాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 17 మంది వటువులకు గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. వేదపండితుడు ఆంజనేయశర్మ, మంథని జయంత్ కుమార్, రొట్టె సురేశ్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
- **ఘనంగా పాఠశాల వార్షికోత్సవం** - ధర్పల్లి, ఏప్రిల్ 23 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బాలకృష్ణ, ఎంఈవో రమేశ్ కుమార్ హాజరై మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. అనంతరం బడిబాట పోస్టర్లను ఆవిష్కరించారు. హెచ్‌ఎం కె.విజయ, ఉపాధ్యాయులు నారాయణ, సత్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
- **కస్తూర్బా గాంధీ పాఠశాల్లో పిల్లలను చేర్పించాలి** - కోటగిరి, ఏప్రిల్ 23 : విద్యార్థులను కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చేర్పించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారిణి సవితారాణి అన్నారు. పాఠశాల ముగింపు, వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం 6 నుంచి 9వ తరగతి విద్యార్థినులకు ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేశారు.

## పేకాట స్థావరంపై దాడి

రెంజల్, ఏప్రిల్ 23: మండలంలోని దూపల్లి శివారులో కల్లు దుకాణం వద్ద పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై కే.చంద్రమోహన్ బుధవారం తెలిపారు. కల్లు దుకాణం ఖాళీ ప్రదేశంలో పేకాడుతున్నట్లు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. స్థావరం వద్ద రూ.11.820 నగదు స్వాధీనం చేసుకొని ఆరుగురు జూదరులను అరెస్టు చేశారు.

**PUBLIC NOTICE**

The public in general are hereby informed that my client **Shek Haleema W/o Shek Nayim,** Aged 69 Yrs, R/o H.No.11-1-55/1, Chandra Shekar Colony, Nizamabad made an application for availing house loan by mortgaging the schedule property i.e existing Tin Shed roofed House with Open place bearing Mpl.No.11-1-566, admeasuring total area 100.00 Sq. Yds equal to 83.61 Sq.Mtrs out of which Tin shed roofed plinth area 200.00 Sq.fts situated in Ward No.11, Block No.1, Chandrashekar colony, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad of Nizamabad District.
It is represented by my client that she has lost the original link document i.e Regd. Sale Deed Doct No.6554/2013 Dtd .25.10.2013 whereabouts of same is not known and the same was not traceable.
Therefore general public are hereby informed that if anybody has got any claim or right over the said Regd.Sale Deed Doct No.6554/2013 Dtd.25.10.2013 and subject property they may submit their objections/claim etc with documentary evidence within **ONE WEEK** from date of this publication to the undersigned, later the Shriram Finance Ltd Nizamabad Branch will initiate the loan proceedings and the objections raised later will not be considered.
Hence this Public notice.
**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

### మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం

మోర్తాడ్, ఏప్రిల్ 23: సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత కారణంగా ప్రజలు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు.

### తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

బోధన్ రూరల్, ఏప్రిల్ 23: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎంపీవో మధుకర్ అన్నారు. బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఎల్‌ఆర్‌ఎస్, రాజీవ్ యువ వికాసం పథకాలపై చర్చించారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

## ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు చేయించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్23: ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు జరిగేలా వైద్యులు కృషి చేయాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో బుధవారం వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ విషయంలో డాక్టర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. దవాఖానకు వచ్చే గర్భిణులు, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. లేదంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యులు రవికుమార్, సుప్రియ, అపర్ణ, స్రవంతి, గీత, సతీశ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


నవీపేట, ఏప్రిల్ 23: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు కార్యకకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నవీపేట సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్‌కుమార్, పార్టీ నాయకులు తెడ్డు పోశెట్టి, అల్లం రమేశ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఈనెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభకు మండలం నుంచి పార్టీ కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలిస్తామని పేర్కొన్నారు. ముందుగా మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించి సభకు బస్సులు, ఇతత వాహనాల్లో తరలిరావాలని నర్సింగ్‌రావు కోరారు. మండలంలోని 32 గ్రామాల నుంచి 3000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలను తరలిస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు గైని సతీశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు, పార్టీ నాయకులు

### దుస్తులు సకాలంలో అందించాలి

ముప్కాల్,ఏప్రిల్23: డీఆర్డీవో ఆదేశాలతో మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టి విద్యార్థులకు అందించనున్నట్లు ఏపీఎం ప్రసాద్‌రావు అన్నారు. ఏకరూప దుస్తులను కుట్టి ఇచ్చేందుకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల కొలతలు తీసుకున్నారు. పాఠశాలలు పునః ప్రారంభించే లోపు కుట్టించి ఇవ్వాలని ఏపీఎంసూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రవికుమార్, సీసీ ప్రణీత, స్వరూప, అన్నపూర్ణ, వీవోఏలు పాల్గొన్నారు.



కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

## 'నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు'




బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

శక్కర్‌నగర్, ఏప్రిల్ 23: బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఏఈ శ్రీనివాస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారంటూ మున్సిపల్ ఉద్యోగులు బుధవారం బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈలు శ్రీనివాస్, ముఖయ్య మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అవకతవకలకు పాల్పడినట్లు కొన్ని పత్రికల్లో రాయడం, యూట్యూబ్‌లో ప్రచారం చేయడం సరికాదన్నారు. తాము తప్పులు చేసినట్లు ఆధారాలతో నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమేనని అన్నారు. కార్యక్రమంలో డీఈఈ యోగేశ్వర్, మున్సిపల్ మేనేజర్ రమేశ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు

శక్కర్‌నగర్, ఏప్రిల్ 23: బోధన్ పట్టణంలోని పలువురు మైనర్లు, వారి తల్లిదండ్రులకు బుధవారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాహనాలు నడుపుతున్న మైనర్లను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారితో పాటు వాటి యజమానులు, తల్లిదండ్రులపై కూడా కేసుల నమోదు చేస్తామని పట్టణ సీఐ వెంకట నారాయణ హెచ్చరించారు. నిత్యం మైనర్ వాహనాల తనిఖీలు కొనసాగుతాయని, ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పట్టణ సీఐ వెంకట నారాయణ కోరారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్23: ప్రతి ఒక్కరూ ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రిక అన్నారు. ఆ కళాశాలలో బుధవారం షేక్‌స్పియర్ జయంతి సందర్భంగా ఆంగ్ల భాషా దినోత్సవం నిర్వహించారు. జీవితంలో ఇంగ్లిష్ భాష పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం



విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ అందిస్తున్న హెచ్‌ఎం అబ్దుల్ కరీం

రెంజల్, ఏప్రిల్ 23: మండలంలోని కందకుర్తి జడ్పీ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ఆవరణలో బుధవారం గోల్డ్ మెడల్స్ ప్రదానం చేసినట్లు హెచ్‌ఎం అబ్దుల్ కరీం తెలిపారు. సామాజిక మాధ్యమంలో వస్తున్న మొబైల్ యాప్‌లను మంచి కోసమే తప్ప చెడు మార్గంలో వాడకూడదన్న సందేశాన్ని నాటిక ప్రదర్శన ద్వారా వివరించిన విద్యార్థులకు ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అన్వర్ చేతుల మీదుగా గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

**భీమ్‌గల్ శాఖ (13861)**
సర్వే నం. 1/ఎ, ఎం.ఆర్.ఓ ఆఫీస్ రోడ్, భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా

Ref No: RO/CRLD/147/2024-25 తేది: 20/03/2025

**SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**టు : రుణగ్రహీత :** 1) శ్రీ సిద్దపెల్లి అజయ్ కుమార్ తండ్రి శ్రీ సిద్దపెల్లి బాబన్న, ఇ.నం. 3–41, భీమ్‌గల్ మండలం, ముచ్కూర్ గ్రామం నిజామాబాద్–503307. 2. శ్రీ సిద్దపెల్లి వినయ్ తండ్రి శ్రీ సిద్దపెల్లి బాబన్న ఇ.నం. 3–41, భీమ్‌గల్ మండలం, ముచ్కూర్ గ్రామం, నిజామాబాద్ – 503307. **హామీదారు:** 3. శ్రీ ఎం. విగ్నేశ్వర్, ఇ.నం. 6–56/5, ఎస్.సి. వాడ వెల్పూర్ మండలం, మోతె, నిజామాబాద్ – 503311.

**సర్/మేడమ్,**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

ఇందులో చిరునామాదారు నెం.1&2 అయిన మీరు మా **భీమ్‌గల్ శాఖ** నుండి దిగువ తెలిపిన రుణసదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయిలు/ వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా **16-03-2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 16–03–2025 నాటికి **రూ. 17,08,604.96/- (పదిహేడు లక్షల ఎనిమిది వేల ఆరు వందల నాలుగు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే).** పైన తెలిపిన ఖాతాలో నెం.1&2 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

| ఖాతా నెం. & వసతి (HLPGN) | NPA తేదీ నాటికి అనగా 16.03.2025 నాటికి బకాయి మొత్తం (రూ. లలో) | వర్తించని వడ్డీ 16.03.2025 వరకు (రూ. లలో) | అపరాధ వడ్డీ (సింపుల్) (రూ. లలో) | బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ ఛార్జీలు (రూ. లలో) | NPA తేదీ అనగా 16.03.2025 నుండి అందిన క్రెడిట్స్ (రూ.లలో) | NPA తేదీ అనగా 16.03.2025 నాటికి మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|---|---|---|
| 138630100028997 హౌసింగ్ లోన్ | 16,73,877.78 | 34,727.18 | 0.00 | 0.00 | 0 | 17,08,604.96 |

మొత్తం బకాయిలు: రూ. 17,08,604.96/- (పదిహేడు లక్షల ఎనిమిది వేల ఆరు వందల నాలుగు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే)

**శ్రీ సిద్దపెల్లి అజయ్ కుమార్, తండ్రి శ్రీ సిద్దపెల్లి బాబన్న** నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు డాక్యుమెంట్లు 19 మార్చి 2018న ఎగ్జిక్యూట్ చేశారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

**స్థిరాస్తి యొక్క తనఖా ఇక్కడ క్రింద వివరించబడినది**

రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా భీమ్‌గల్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ జిల్లా పరిషత్ నిజామాబాద్, మండలం పరిషత్ భీమ్‌గల్, గ్రామ పంచాయత్ ముచ్కూర్, నిజామాబాద్ జిల్లా, భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామం వద్ద గల 161.87 చ.అ.ల బిల్టప్ ఏరియా, విస్తీర్ణం మొత్తం సైట్ ఏరియా 2849.55 చ.గజాలు లేదా 0–23.55 గుంటలు, సర్వే నం. 124/AA, 124/Eలలో ఓపెన్, ల్యాండ్‌తో పాటు G.P.నం. 3–41/1, కూల్చివేసిన ఇంటిలో నిర్మించబడిన కొత్త ఆర్.సి.సి. ఇల్లు యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: బైపాస్ రోడ్, దక్షిణం: ఇతరుల ఇల్లు మరియు 13'–0'' వెడల్పు రోడ్డు, తూర్పు: జెన్ను బాబయ్య మరియు ఇతరుల ఇల్లు. పడమర: మోరేపల్లి లింగయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం.

పై ఆస్తి శ్రీ సిద్దపెల్లి అజయ్ కుమార్, తండ్రి శ్రీ సిద్దపెల్లి బాబన్నకు చెందినది. ఇది ఫ్రీ హోల్డ్ ఆస్తి. కావున మీరు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం 16.03.2025 నాటికి రూ. **రూ. 17,08,604.96/- (పదిహేడు లక్షల ఎనిమిది వేల ఆరు వందల నాలుగు రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే)** చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడం జరిగింది. మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు చార్జీలు మరియు ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు మీ బాధ్యతలను పూర్తిగా డిశ్చార్జ్ చేయండి, లేని పక్షంలో పేర్కొన్న చట్టం క్రింద ఇవ్వబడిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా మేము పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి నిర్బంధించబడతాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

ప్రచురణ తేది: 24.04.2025, ప్రదేశం: నిజామాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

## ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకోవాలి

మోర్తాడ్, ఏప్రిల్ 23: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకోవాలని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న అన్నారు. కళాశాలలో బుధవారం ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. వివిధ కోర్సుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించి ప్రశంసపత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శనలతో అలరించారు. వైస్‌ప్రిన్సిపాల్ భూపతి తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థినికి గోల్డ్‌మెడల్, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్

**విద్యార్థినికి అభినందనలు**

బాల్కొండ, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని కేజీబీవీకి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూప్‌లో డి.రితీశ్ 954 మార్కులు సాధించగా అధ్యాపకులు, ప్రత్యేకాధికారిని భవాని అభినందించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 87 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 22 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించారని అన్నారు. మొత్తం కళాశాలలో 88 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

రెంజల్, ఏప్రిల్ 23: కందకుర్తి గ్రామ శివరులో ఇటీవల ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బుధవారం ప్రమాదరకంగా ఉన్న మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మహారాష్ట్రలో పండించిన ధాన్యాన్ని తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు తరలించకుండా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇక్కడ వద్ద మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే వాహనాలను క్రమబద్ధీ కరించేందుకు ముల మాలుపు వద్ద రేడియం డ్రమ్ములను ఏర్పాటు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## నెమలికి గాయం.. అధికారులకు అప్పగింత



నెమలి గాయాలను పరిశీలిసున్న అధికారి

వేల్పూర్, ఏప్రిల్23: మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గాయపడిన నెమలిని బుధవారం గ్రామస్తులు ఫారెస్ట్ అధికారికి అప్పగించారు. జాన్కంపేట్ శివారులో చేపలు పట్టడానికి వెళ్లిన గ్రామానికి చెందిన గంగపుత్రులు చెరువులో గాయపడిన నెమలిని చూసి తాజా మాజీ సర్పంచ్ సౌడ రమేశ్‌కు సమాచారం అందించారు. మాజీ సర్పంచ్ స్పందించి ఫారెస్ట్ అధికారికి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. దీంతో ఫారెస్ట్ అధికారి ఉత్తమ్ ఘటనా స్థలానికి చేరుకుని నెమలిని స్వాధీనం చేసుకున్నారు.

## డ్రంకన్‌డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

రెంజల్, ఏప్రిల్ 23: మండలంలోని సాటాపూర్ తెలంగాణ చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేయగా పట్టుబడిన ముగ్గురికి బోధన్ సెకండ్ క్లాస్ జడ్జి శేష తల్ప సాయి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ బుధవారం తెలిపారు. వీరన్నగుట్ట గ్రామానికి చెందినవీర బత్తుల సాయిలుకు రూ. 4వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు.

## నేడు 'భూ భారతి'పై అవగాహన

భీమ్‌గల్, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు భూ భారతి (ఆర్‌వో ఆర్ చట్టం)పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.